ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


చిట్యాల: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నకిరేకల్, మునుగోడు ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి


నల్లగొండ టూటౌన్: నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


నల్లగొండ: నివాళులర్పిస్తున్న జెడ్పీ సీఈఓ


అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న నల్లగొండ ఆర్టీసీ డిపో అధికారులు


నల్లగొండ: నివాళులర్పిస్తున్న ఎఫ్‌సీఐ ఉద్యోగులు


నల్లగొండ: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


తిప్పర్తి మండలం సిలార్‌మియాగూడెంలో..


నార్కట్‌పల్లి : ఏపీ లింగోటంలో..


కట్టంగూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో..


నకిరేకల్ : పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి


కనగల్: తేలకంటిగూడెంలో..


శాలిగౌరారంలో..


నల్లగొండక్రైం: పోలీస్ కార్యాలయంలో..


గట్టుప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో..


కేతేపల్లిలో..


మర్రిగూడ : శివన్నగూడలో..


పీఆర్‌టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో..


మునుగోడులో..


చండూరు మండల కేంద్రంలో..


నకిరేకల్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శేఖర్

కేతేపల్లి: మండలంలోని ఉప్పలపహాడ్ బస్‌స్టేజీ వద్ద ప్రాణదాతలు ఫౌండేషన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్ ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేరుగుమళ్ల రాజ్, ఇనుపాముల ఎంపీటీసీ బొజ్జ సుందర్, మట్టి సాల్మన్, కత్తుల వీరు, కీర్తి వెంకన్న, సతీష్‌రెడ్డి, సోమసాని వెంకట్ రెడ్డి, ఎల్.రాజు, అశోక్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

శాలిగౌరారం: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కట్ట వెంకటరెడ్డి, శ్రీనివాసులు, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, జేరిపోతుల చంద్రమౌళి, చివుట సైదులు, చలకాని కొమరయ్య, మామిడి రమేష్, తీగల వెంకన్న, వెంకటయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో ఓబీసీల అభివృద్ధి సాధ్యం

నల్లగొండ టూటౌన్: బీజేపీతోనే ఓబీసీల అభివృద్ధి సాధ్యమని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కల రాజుయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కనకయ్య, ఏరుకొండ హరి, దాసోజు యాదగిరి చారి, వనం మదన్‌మోహన్, వీరేశం, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు పండ్లు పంపిణీ

నల్లగొండ టూటౌన్: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి క్రీడలు నేర్చుకుని జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని నలగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఛత్రపతి శివాజీ ఫుట్‌బాల్ లీగ్ పోటీలకు ఆయన హాజరై క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించడం ద్వారా ఆరోగ్యంతోపాటు క్రమశిక్షణ అలవాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మపాల గిరిబాబు, మద్ది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

చిట్యాల: పట్టణంలోని పదో వార్డు అంబేద్కర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలో ఉత్సవాల నిర్వహణకు బీజేపీ రాష్ట్ర నాయకుడు కునూరు సంజయ్‌దాస్‌గౌడ్ ఆదివారం రూ.10 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్, ఎస్సీ మోర్చా ఇన్‌చార్జ్ మాస శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె వెంకన్నగౌడ్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చండూరు : పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం బీజేపీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. దళిత మోర్చా అధ్యక్షుడిగా ఇరిగి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శులుగా దుబ్బ గణేశ్, పేర్ల గురుస్వామి, ఓబీసీ మున్సిపల్ అధ్యక్షుడిగా గండు శ్రీకాంత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా భూతరాజు రాజశేఖర్, కొలుగూరు వెంకన్నలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహగుప్తా, ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామిగౌడ్, బోడ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి, ఆంజనేయులు, బొబ్బిలి శివయాదవ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతాచార్యులుకు జాతీయ పురస్కారం

నార్కట్‌పల్లి: మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన ఉత్తరపల్లి అనంతాచార్యులుకు ఉత్తమ అర్చకుడిగా తెలుగు వెలుగు సాహితీ వేదిక వారి ఉగాది జాతీయ పురస్కారం లభించింది. ఆదివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పురస్కారం అందుకున్నారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

యానాల ప్రభాకర్‌రెడ్డికి ఉగాది పురస్కారం

నల్లగొండ: ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్‌ప్రతిష్టాన్ సంస్థల వైస్ చైర్మన్ డా. యానాల ప్రభాకర్‌రెడ్డికి ఉత్తమ సేవా అవార్డు–2024 దక్కింది. జస్టిస్ శ్రీసుధా, జాయింట్ డైరెక్టర్ మదన్‌మోహన్, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఫౌండర్ సీఈఓ సత్యవోలు రాంబాబు చేతులమీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో గుమ్మి రాంరెడ్డి, రవిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రవీందర్‌రావు



మర్రిగూడ: మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెన్నమనేని రవీందర్‌రావు నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈమేరకు రవీందర్‌రావుకు పార్టీ జిల్లా అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ నియామకపత్రాన్ని అందజేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రవీందర్‌రావును సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, పాక నగేష్‌యాదవ్, ఏర్పుల శ్రీశైలం, ఎలిమినేటి సత్తిరెడ్డి, రావుల రాములుగౌడ్, మాదగోని శ్రీనివాస్, భీమనగోని యాదయ్య, బండి హన్మంతు, సిరిపంగి శ్రీనివాస్, వడ్డె వెంకటేష్, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంజన్‌కుమార్

చిట్యాల: గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన పెద్దగోని అంజన్‌కుమార్‌గౌడ్ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. అంజన్‌కుమార్‌గౌడ్‌కు ఆ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ఆదివారం నియామక పత్రం అందజేశారు.

కొండముచ్చుకు అంత్యక్రియలు

నకిరేకల్: మున్సిపాలిటీ పరిధిలోని బాబాసాహెబ్‌గూడెంలో ఆదివారం కొండముచ్చుకు గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. వివరాలు.. మూడేళ్ల క్రితం బాబాసాహెబ్‌గూడెంలో కోతులు విపరీతంగా సంచరిస్తుండడంతో తమ పంటలను కాపాడుకునేందుకు గ్రామస్తులు ఆంధ్రప్రదేశ్ నుంచి కొండముచ్చును కొనుగోలు చేసి తీసుకొచ్చారు. దానికి ఒక బోను తయారుచేసి కోతులు వచ్చినప్పుడు వీధుల్లో తిప్పేవారు. ఆదివారం అకస్మాత్తుగా కొండముచ్చు అనారోగ్యం పాలై మృతిచెందింది. దీంతో బాబాసాహెబ్‌గూడెం గ్రామస్తులు కొండముచ్చుకు అంత్యక్రియలు నిర్వహించారు.

కంఠమహేశ్వరస్వామి ఆలయంలో పూజలు

మునుగోడు: మండలంలోని గూడపూర్ గ్రామంలో ఆదివారం కంఠమహేశ్వరస్వామి బోనాల పండుగ నిర్వహించారు. వేడుకల్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కల్లు, గీత కార్మిక సంఘం మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశిడి యాదయ్యగౌడ్, కైలాస్‌గౌడ్, తిరిపారి వెంకటేశ్వర్లు, పోగుల ప్రకాష్, జాజుల సత్యనారాయణ, సురేష్ పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్

మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం

- నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

కనగల్: నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో సైదిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో నల్లగొండ గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. దేశంలో ఈసారి బీజేపీ గెలిచే 400 సీట్లలో నల్లగొండ కూడా ఉంటుందన్నారు. బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో


దోశ వేసి ఓటు అభ్యర్థిస్తున్న సైదిరెడ్డి

గెలిపించాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, గోలి మధుసూదన్‌రెడ్డి, పోతెపాక సాంబయ్య, పిల్లి రామరాజుయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక లింగస్వామి, జిల్లా కోశాధికారి ఫకీరు మోహన్‌రెడ్డి, పెరిక మునికుమార్, కార్యదర్శి పాశం శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం మహేష్, కనగల్ మండల అధ్యక్షుడు పులకర భిక్షం, మండల ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, బైరగాని అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో పిల్లి రామరాజు, రేఖ నాగబాబు ఆధ్వర్యంలో 200 మంది బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గెలవగానే పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రావెళ్ల కాశమ్మ, దాయం భూపాల్ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నార్కట్‌పల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని జువ్విగూడెం, నెమ్మాని గ్రామాల్లో కొనసాగుతున్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

చండూరు : కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని తహసీల్దారు రాములు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట సిబ్బంది సాయి, రైతులు ఉన్నారు.


నార్కట్‌పల్లి : జువ్విగూడెం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని గుండ్లపల్లి, కొత్తపల్లి, ఎస్ఎల్‌బీసీలో ఏర్పాటుచేసి కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. ఆయన వెంట అధికారులు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

సీపీఎం ఇంటింటి ప్రచారం

కేతేపల్లి: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు కోరారు. ఆదివారం కేతేపల్లిలో సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జహంగీర్ ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. జహంగీర్‌ను గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్థు మారయ్య, ఏళ్ళ అశోక్‌రెడ్డి, వంగూరి వెంకన్న, సొడయ్య, ఎ. నాగయ్య, పెరిక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎంకు మద్దతు ఇవ్వాలి

చిట్యాల: నిరంతరం ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే సీపీఎం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎండీ.జహంగీర్‌కు ప్రజలంతా మద్దతిచ్చి గెలిపించాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు, వెలిమినేడు ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నర్సింహ కోరారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఆదివారం జరిగిన మహిళా సంఘం సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో సీపీఎం చిట్యాల మండల కార్యదర్శి అర్రూరి శ్రీను, గ్రామ కార్యదర్శి నరేష్, అర్రూరి చంద్రకళ, జయమ్మ, కళమ్మ, చంద్రమ్మ, అలివేలు, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నకిరేకల్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


కట్టంగూర్: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నకిరేకల్ : పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1988–89 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థి ప్రస్తుత మున్సిపల్ వార్డు కౌన్సిలర్ కొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో అప్పటి గురువుల ముస్కు కృష్ణారెడ్డి, పోతుల మల్లయ్య, మిట్టా లక్ష్మారెడ్డి, చిక్కు చంద్రమౌళి, పూర్వ విద్యార్థులు కొండ మట్టయ్య, పోతుల రవి, ముజీబ్, రాంమూర్తి, మాచర్ల సైదులు, అమీర్‌పాష, వంటిపాక వెంకటేశ్వర్లు, మటన్ లింగయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997–98 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి, మెమోంటో అందజేసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు లక్ష్మణాచారి, భాస్కర్‌రెడ్డి, కళింగాచారి, శ్రీనివాస్, నజీరుద్దీన్, బాబా, అబ్దుల్ సలాం, మదార్, సత్యం, రఘునందన్. ఉపేందర్, మురళి, వెంకటేష్, శేఖర్, సత్యనారాయణ, రామేశ్వర్, సునిత, ప్రగతి, జ్యోతి, శోభ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని రామగిరి అయ్యప్ప స్వామి ఆలయంలో విషూఖని మహోత్సవం, పూజా కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి ఎదుట పండ్లు, కూరగాయలు, ధాన్యాలు ఆభరణాలు పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుమార్, సెక్రటరీ లక్ష్మణ్ గౌడ్, గురుస్వామి నోముల శ్యామ్, ఉప గురుస్వామి అశోక్, తుపాకీ భిక్షం, మేడం విశ్వప్రసాద్, బండారి వెంకన్న, బండారు హరి, లక్ష్మీనాథ్, కరుణాకర్, బాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పుట్టిన రోజు వేడుకలు

చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలోని శివాలయంలో అయ్యప్పస్వామి పుట్టిన రోజు వేడుకలను ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతీక్ రెడ్డి జయంతి

నల్లగొండ: రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనయుడు ప్రతీక్ రెడ్డి జయంతిని ఆదివారం నల్లగొండ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనయుడు ప్రతీక్‌రెడ్డి జయంతిని నకిరేకల్‌లో జరుపుకున్నారు. ప్రతీక్‌రెడ్డి చిత్రపటానికి దైద రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.

పలువురికి సన్మానం

కనగల్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మగూడెం, కనగల్, బొమ్మెపల్లి, లచ్చుగూడెం, తిమ్మన్నగూడెం, తేలకంటిగూడెం, తిమ్మాజిగూడెం గ్రామాలకు చెందిన విద్యార్థులకు యోగా, ప్రాణాయమం, కెరీర్ గైడెన్స్, ఐకాన్ హాస్పిటల్ సహకారంతో మెగా హెల్త్ క్యాంపు, గ్రామాల్లో ప్రభుత్వ కొలువులు సాధించిన వారిని సన్మానించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కనగల్ మండల అధ్యక్షుడు నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, లయన్స్ క్లబ్ సెక్రటరీ నీలకంఠం శేఖర్, కోశాధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ పాలకూరి సైదులు, మురళీధర్‌గౌడ్ పాల్గొన్నారు.